తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం,21.10.2024 | పేజీలు : 08
Follow :

# కష్టపడ్డ కార్యకర్తలకు లబ్ధిచేకూరాలి

- **ఇందిరమ్మ కమిటీల్లో వారికి అవకాశం ఇవ్వాలి**
- **కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండల అధ్యక్షుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు**



మంథని, రామగిరి, (జనంసాక్షి ) : ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు త్వరలో నియోజకవర్గానికి సుమారు 4,000 ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేసి పేదల సొంతింటి కల నెరవేర్చి ఎందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టగా ఏందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక బాధ్యత ఇందిరమ్మ కమిటీలకు అప్పగించిన విషయం తెలిసిందే. దీనితో ఇందిరమ్మ కమిటీలకు ప్రాధాన్యత పెరిగింది.గ్రామ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ఇద్దరు మహిళా సంఘాల సభ్యులతో పాటు మరో ముగ్గురికి కమిటీలో చోటు కల్పించనున్నారు. ఇది ఇలా ఉంటే మంథని నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీల నియామకాలపై మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా శనివారం హైదరాబాదులోని మినిస్టర్ క్వాటర్స్ లో మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పార్టీ పదవుల్లో ఉన్న వారికి ఇందిరమ్మ కమిటీలో చోటు కల్పించవద్దని అన్నారు. ఇందిరమ్మ కమిటీలో ఉన్న వారికి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ కమిటీల నియామకాలు బాధ్యత మండల పార్టీ అధ్యక్షులదేనని... మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు ఇంద్రమ్మ కమిటీలో సభ్యులుగా నియమించవద్దని ఒకవేళ నియమిస్తే వాటిని రద్దు చేసి మళ్ళీ కొత్త కమిటీలను నియమించాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికి ఇంద్రరమ్మ కమిటీలో చోటు కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మహదేవ్ పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైనాల రాజు, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్ల బాలాజీ, కాటరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, పలిమెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండబోయిన చిన్నాన్న,మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సదువలి, మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, మలహర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య పాల్గొన్నారు.




## జీ.వో 29ని రద్దు చేయాలి

**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 20 (జనంసాక్షి)**
జీ.వో. నెంబర్ 29ని రద్దు చేసి పాత పద్ధతిలోనే గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు గజ్జెల శ్రీకాంత్, జి. తిరుపతి డిమాండ్ చేశారు.ఆన్సర్ బుక్లెట్లో యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్ ముద్రించి ఆయా అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని, స్థానిక తెలంగాణ చౌకు వద్ద ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కండ్లకు గంతులు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీకాంత్, తిరుపతి మాట్లాడుతూ గ్రూప్-1 అభ్యర్థుల సమస్యలను పరిష్కారం చేసి ఎలాంటి వివాదాలు లేకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని, గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను టీజీపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం నివృత్తి చేయాలి అని అన్నారు. గ్రూప్ 1 అభ్యర్థులపై లాఠీచార్జి కు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఖండించారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 55 ప్రకారమే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని కోర్టు కేసులు లేకుండా అభ్యర్థులందరీ

మిగతా 2లో..

## ప్రభుత్వంపై జంగ్‌సైరన్‌కు సిద్ధం...

- **సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకూ వెనుకాడం...**
- **పోరాటానికి సిద్ధమవుతున్న కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 20 (జనంసాక్షి)**
సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి సమస్యలను సాధించుకోవడానికి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల ఆత్మాభిమానాన్ని నిలుపుకోవడానికి ఉద్యమ కార్యచరణకు సిద్ధమని ఎంప్లాయిస్ జేఏసీ పేర్కొంది. ఆదివారం స్థానిక మంకమ్మ తోటలోని టీఎన్జీవోస్ భవన్లో టీఎన్జీవో చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జేఏసీ సమావేశం జరిగింది. జేఏసీ భాగస్వామ్య సంఘాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు పాల్గొన్నాయి.గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా

మిగతా 2లో..





**సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 20 (జనంసాక్షి) :**
రాష్ట్రంలో తొమ్మిది విశ్వవిద్యాలయాల కులపతుల నియామకాల్లో ఎస్సీ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

మిగతా 2లో..



## తక్షణమే రైతు భరోసా,రుణమాఫీ అందించాలి

**భారత రాష్ట్ర సమితి జమ్మికుంట మండల శాఖ....**

జమ్మికుంట, అక్టోబర్ 20 (జనం సాక్షి):ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం అధ్యక్షులు పొనగంటి సంపత్ అధ్వర్యంలో ఆదివారం స్థానిక గాంధీ చౌరస్తాలో బీ ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.ఈ సందర్బంగా పొనగంటి సంపత్ మాట్లాడుతూ వానాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే అవుతుందన్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం అని గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ చెప్పిన మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందన్నారు. వానాకాలం పంట సీజన్ కు పూర్తిగా రైతుబంధును ఈ ప్రభుత్వం ఎగ్గొట్టేసిందన్నారు.

మిగతా 2లో..

# కాంట్రాక్ట్ కార్మికులపై 'పుట్ట' మొసలి కన్నీరు

- **గత పదేళ్లుగా వారి బాధలు కనబడలేదా?**
- **కనీస వేతనాలకు నోచుకోని కాంట్రాక్ట్ కార్మికులు**
- **లాభాల వాటలో భాగస్వామ్యం ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..**
- **మంథని నియోజక వర్గ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, కమాన్పూర్ మండలం అధ్యక్షులు వైనాల రాజు..**



**రామగిరి,జనంసాక్షి:**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల గురించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఓబీ కాంట్రాక్టు కార్మికుల మీద మొసలి కన్నీరు కారుస్తూ గత పదేండ్లు అధికారంలో ఉండి కార్మికుల సమస్యలు పట్టని మట్టి తల్లి పుట్ట మధు మాట్లాడిన తీరును బర్ల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్బంగా బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూదేశంలోనే ఎక్కడలేని చరిత్ర ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికులకు సింగరేణి కార్మికులకు సమానంగా పండుగ అడ్వాన్స్ ఇప్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి శ్రీధర్ బాబుకే చెందుతుంది అర్థం లేని ఆరోపణలు చేస్తే కార్మికుల చేతిలో మరోసారి బుద్ధి చెబుతారు ఓబి కాంటాక్ట్ లో పనిచేసే కార్మికులకు తప్పకుండా న్యాయం చేసే బాధ్యత సింగరేణి ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు తీసుకున్నారు తీసుకుంటారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీ అనుచరులతో ఇదే సుషి క్యాంపు గాని హెచ్డి క్యాంప్ గాని ఎన్సిసి క్యాంప్ లో మీ అనుచరులు ప్రవేట్ ఓబి కాంట్రాక్టర్ కంపెనీలను బెదిరిస్తూ వసూలు చేసి నీకు ఇచ్చిన ముడుపుల సంగతి గుర్తు తెచ్చుకో నీ ఇల్లు కట్టుకోవడంలో ఈ ఓబి కాంట్రాక్ట్ కంపెనీలు పాత్ర లేదా ఇటు రచ్చపల్లిలోని అనుచరుడు ఇటు రామగిరి లో మీ అనుచరుడు ఓబి ప్రవేట్ కంపెనీల పై పడి వాళ్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసుకుంటూ ఉద్యోగాలు పెట్టించిన చరిత్ర మీది కాదా ఓబి కాంట్రాక్టు కంపెనీల మేనేజర్లను మీ ఇంటికి పిలుచుకొని సెటిల్మెంట్ చేసుకున్న చరిత్ర మీది కాదా నిజాయితీగా ఈ ప్రాంత భూములు ఇండ్లు కోల్పోయిన భూ నిర్వాసితులకు అండగా నిలుస్తూ

మిగతా 2లో..

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**
నేటి నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని,పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో విద్యార్థులకు ఆన్లైన్ లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లుజిల్లా ఎస్.పి సింధు శర్మ తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయల ఆవరణలో పోలీస్ అమరవీరుల స్థూపాన్ని కొత్తగా నిర్మించడం జరిగిందని. రేపు జరగబోయే పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్కడే నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా నేడు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్బంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలీస్ సంస్మరణ కార్యక్రమాలలో బాగంగా 21 నుండి 24వ వరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, నిర్వహించి పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక

మిగతా 2లో..



## శంకరపట్నంలో బిఆర్ఎస్ నిరసన

శంకరపట్నం అక్టోబర్ 20 జనంసాక్షి:కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తామన్న రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాద్యక్షుడు గంటా మహిపాల్ మాట్లాడుతూ.. ప్రతి రైతుకు ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని ధ్వజమెత్తారు.మాజీ జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాజామాజీ సర్పంచులు పల్లె సంజీవరెడ్డి, గోపు విజయ్ కుమార్ రెడ్డి, మొకిరాల కిషన్ రావు, కాటం వెంకటరమణారెడ్డి, చుక్కల రవి, చింత రెడ్డి మహేందర్ రెడ్డి, చిమిరాల శేషాచారి, పంజాల రాజయ్య, హుజురాబాద్ వ్యవసాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, మెట్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్యక్షుడు పొద్దుటూరి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు అంతం రవీందర్ రెడ్డి, డైరెక్టర్ బోడ సుధాకర్, గద్దపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్యక్షుడు గుర్రాల తిరుపతి రెడ్డి, కొత్తగట్టు అలయ మాజీ చైర్మన్ మల్హర్రావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొయ్యడ పరుశరాములు, గద్దపాక మాజీ ఎంపీటీసీ భూమ సంపత్, బిఆర్ఎస్ పార్టీ కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమార్, ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు దేవునూరి సమ్మయ్య, నాయకులు మోరె శ్రీనివాస్, దేవునూరి మల్లేశం, గొడిశాల తిరుపతి, పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు డబ్బులు విడుదల చేయాలి

**– బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా.**



వీణవంక అక్టోబర్ 20 (జనంసాక్షి) :వీణవంక కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతుబంధు కింద ఎకరానికి రూ.15,000 రైతులకు ఇస్తానని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం వీణవంక మండల కేంద్రంలో కరీంనగర్ జమ్మికుంట ప్రధాన రహదారి పై నిరసన ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి.నాయకులు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్న ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు ముఖ్యంగా రైతులకు రెండు లక్ష రుణమాఫీ ఎకరానికి 15, రైతుబంధు ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి రైతు ఖాతాల్లోకి రెండు లక్షల రుణమాఫీ.ఎకరానికి 15000 రూపాయల.రైతు బంధు డబ్బులు విడుదల చేయాలని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరింత ఆందోళన కార్యక్రమము చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ముసిపట్ల తిరుపతి రెడ్డి.మాజీ సర్పంచులు నీల కుమారస్వామి. బండారి ముత్తయ్య.బండ కిషన్ రెడ్డి. పోతుల నరసయ్య.మోరే సారయ్య.రమేష్.నాయకులు మధుసూదన్ రెడ్డి.తాళ్లపల్లి మహేష్.ఎండి యాసీన్.గెల్లు రమేష్. చైతన్య.రాజు.రవి తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జమిలి సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 20 (జనంసాక్షి):** ఒకే దేశం ఒకే ఎన్నిక రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, మోడీ ప్రభుత్వ ప్రతిపాదన ను దేశ ప్రజానీకం వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. ఆదివారం ముకుందలాల్ మిశ్రాభవన్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు– మన కర్తవ్యం అనే అంశంపై గిట్ల ముకుందరెడ్డి అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్లో వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే భాష,ఒకే సంస్కృతి, ఒకే నాయకుడు అనే నినాదానికి కొనసాగింపుగానే రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే చర్యలకు పూనుకుంటుందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సెమినార్ లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్, ఎడ్ల రమేష్, జి.రాజేశం, శీలం అశోక్, నాయకులు వామన్ రావు, రమణ, తిరుపతి నాయక్, గజ్జల శ్రీకాంత్ , కె .అరవింద్, రాయి కంటి శ్రీనివాస్, పుల్లెల మల్లయ్య, నరేష్, బాషీర సంపత్ రావు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక్‌గౌడ్‌కు పురుమల్ల ఆర్థికసాయం



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 20 (జనంసాక్షి) :**ప్రభుత్వ వికలాంగుల వృద్ధుల ఆశ్రమంలో ఉండే వికలాంగుడైన గొర్కా కార్తీక్ గౌడ్ కు ఈనెల 14న చాకుంట క్రాస్ రోడ్ వద్ద ఆక్సిడెంట్ జరగగా తీవ్రంగా గాయపడిన కార్తీక్ ను కార్తికేయ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. కరీంనగర్ కార్తికేయ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన కార్తీక్ కి కాలుకి 2 చోట్ల రాడ్ వేసి ఆపరేషన్ చేసినందున ఆపరేషన్ కు ఒక లక్ష 60 వేల రూపాయలు ఖర్చు కాగా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, కందుల రాజన్న పటేల్ చారిటేబుల్ ట్రస్ట్ సభ్యులు 27,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ... అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మనకు ఏదైనా జరిగితేనే ఓర్చుకోవడానికి కష్టంగా ఉంటుందని అలాంటిది జన్మతః అంగవైకల్యం పొంది ఉన్న కార్తీక్ పరిస్థితి అర్థం చేసుకొని ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగురి సాయి కృష్ణా రెడ్డి, అమర్ బండారి, కొండ అభిషేక్, కొట్టి వినయ్ పటేల్, కటపల్లి విద్యాసాగర్ రెడ్డి, విశ్వాస్ తిప్పని, సంకినేని రాణా ప్రతాపరావు, అజయ్ పటేల్ ముంజం, ప్రదీప్ కుమార్ డింపు, చందుపట్ల సాయి శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్‌కు రూ. లక్ష విరాళం

**– అందజేసిన జొన్నల మాధవీలత**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 20 (జనంసాక్షి) :** శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా నిర్వహింపబడుచున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరినగరమును ఇంటర్నేషనల్ స్కూల్ గా మార్పు చేయుటకు విద్యాపీఠం సంకల్పించినందున అందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన భవన నిర్మాణమునకు పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాలో ఉంటున్న జొన్నల మాధవీలత వారి తల్లిదండ్రులైన జొన్నల హనుమంతరెడ్డి దంపతులల ద్వారా ఒక లక్ష రూపాయల చెక్కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల రాజమౌళి జొన్నాల మాధవీలత కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బలమూరి కరుణాకర్ రావు , కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి , సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి , సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ , సహ కార్యదర్శి కొండ గంగాధర్, రాపర్తి శ్రీనివాస్, టి రాజేశ్వర రావు, శ్రీరామోజు రవి పాల్గొన్నారు.

# రైతులకు రైతు భరోసా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం

**బి ఆర్ఎస్ పార్టీ వె సైదాపూర్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య**



సైదాపూర్(జనంసాక్షి) :సైదాపూర్ మండల కేంద్రంలో రైతులకు రైతు భరోసా ఇవ్వడం లేదని కేటీఆర్ సతీష్ బాబు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో రోడ్లపై ధర్నాలు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతుబంధు రద్దుకు కుట్ర పన్నుతోందని బిఆర్ఎస్ పార్టీ వె సైదాపూర్ మండల అధ్యక్షుడు సోమరపు రాజయ్య ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం సైదాపూర్ మండల కేంద్రంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సోమారపు రాజయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సీఎం రేవంత్ రెడ్డి, పూటకో మాట మాట్లాడే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వం కూలిపోక తప్పదని హెచ్చరించారు.. వెన్నంపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు బిల్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, రావుల రవీందర్ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, పైడిపల్లి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల యూత్ నాయకులు మాస్వామి,పోతిరెడ్డి హరీష్,నరేష్, సుద్దాల నర్సింగ్,అందే అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆన్లైన్లో వ్యాసరచన పోటీలు

వినియోగం, షి టీం, భరోసా, సైబర్ సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు, విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.అలాగే రక్త దాన శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని యువకులు పెద్ద ఎత్తున ఈ రక్త దాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేయాలని కోరారు.

## సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఈ సందర్భంగా సీఎం కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి కూడా వైస్ ఛాన్సలర్ల నియామకాల్లో దళితులకు చోటు కల్పించలేదని, ఆ లోటును భర్తీ చేయడమే కాకుండా ఎస్సీ లకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో దళిత జాతి గర్వ పడుతోందంటూ ముఖ్యమంత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో పొగడ్తలతో ముంచెత్తారు.

## కాంట్రాక్ట్ కార్మికులపై 'పుట్ట' మొసలి కన్నీరు

వారికి ఉద్యోగాలకు అవకాశాలు కల్పించిన ఘనత దుద్దిల్ల కుటుంబానికి చెందుతుంది అలాంటి కుటుంబం పై లేని పోనీ ఆరోపణలు చేస్తే పుట్టగతులు ఉండవు ఇకనైనా నీ చిల్లర రాజకీయాలు మానుకొని ఉండాలని హెచ్చరించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోట చంద్రయ్య మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఎక్స్ ఎం పి టి సి ముత్యాల శ్రీనివా స్ యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు దాసరి శివ ఎక్స్ ఎంపీపీ నీరజ తులసి రామ్ గౌడ్ సెంటినరి కాలనీ టౌన్ అధ్య క్షులు కాటం సత్యం నాయకులు గాజుల శ్రీని వాస్ ఉడుత శంకర్ రామ్ నారాయణ బొజ్జ సతీ ష్ శ్రీనివాస్ అవినాష్ కామెర నరేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీ.వో 29ని రద్దు చేయాలి

సమస్యలు పరిష్కరించి పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్, డివైఎఫ్ఐ నాయకులు తిరుపతి నాయక్ రాముడు రాజశేఖర్ రాజేందర్ ఎస్ఎఫ్ఐసందేశ్, ఆకాశ్, విష్ణు, సన్నీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై జంగ్‌సైరన్‌కు సిద్ధం...

ప్రతి నెల మొదటి తారీకు నే జీతాలు ఇస్తున్నందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ముక్తకంఠంతో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరంఅత్యవసర డిమాండ్లను సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ, విశ్రాంతి ఉద్యోగులు సంఘాల బాధ్యులు, జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, సంగెం లక్ష్మణరావు, కట్ట రవీంద్ర చారి, పి.ఆర్ శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, తూముల తిరుపతి, నరహరి, గోనె శ్రీనివాస్, ముల్కల కుమార్, ఆదర్శన్ రెడ్డి, ఎంఏ ఖాద్రి ఖాజా, మంజూర్అలీ, కరుణాకర్, చంద్రశేఖర్, వెలిచాల వెంకటస్వామి, పాతూరి రాజిరెడ్డి, ఏం రామ్మోహన్, కోట రామస్వామి, యు.ఎంకన్న, జి.నర్సయ్య, ఎం.ఎ.హమీద్, పి.కేశవ రెడ్డి, సురేందర్ రెడ్డి, శశిధర్ శర్మ, ఈ.శారద, లలితమేరి,మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, జి.ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, నాగరాజు, యం.కిరణ్ కుమార్, జి.రమేష్ , సునీత, సరిత, విజయ లక్ష్మి, సర్దార్ హర్మేందర్ సింగ్, జిలలుద్దీన్ అక్బర్ పాల్గొన్నారు.

## తక్షణమే రైతు భరోసా,రుణమాఫీ అందించాలి

లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రేపు మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందన్నారు. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులెత్తేస్తున్నట్లు ప్రకటించారన్నారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునే ప్రశక్తి లేదన్నారు్యో పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, రైతు నాయకుడు కనపర్తి లింగారావు, బిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

వీణవంక అక్టోబర్ 20 (జనం సాక్షి) వీణవంక మండలం లోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గువ్వల సంగీత (33) సంవత్సరాలు చొప్పదండిలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. 10 సంవత్సరాల క్రితం మృతురాలి భర్త కొండయ్య అనారోగ్యంతో మృతి చెందగా తన బిడ్డ కిరణ్మయి తోపాటు కరీంనగర్ నుండి తన తల్లి ఇల్లు అయిన వీణవంక మండలంలోని ఇప్పలపల్లి లో ఉంటుంది.కానీ గత రెండు నెలలుగా విపరీతమైన జ్వరంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న నయం కాలేదని జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి 10 గంటల ఆదివారం రోజు ఉదయం 05:30 గంటల మధ్యలో తన ఇంటిలో పైకప్పుకు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందిందని మృతురాలి తల్లి ఆకునూరి మదనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

# రైతులకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

**ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు**

**ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్**



**రాయికల్ అక్టోబర్ 20(జనం సాక్షి):**వానకాలం ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఇవ్వమని ఎగవేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆదివారం రోజున రాయికల్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు. .ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి అసెంబ్లీ ఎన్నికల్లో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టాలని. పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగా చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.. రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, మండల మహిళ అధ్యక్షురాలు స్పందన ,మాజీ AMC వైస్ ఛైర్మన్ బర్కం మల్లేష్, సమన్వయ కమిటి సభ్యులు కొండపల్కుల రత్నాకర్ రావు, కొల్లూరి వేణు, కంటే గంగారాం కౌన్సిలర్లు కాంతరావు, సాయి కుమార్,తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్ గౌడ్, మహేందర్, శ్రీరాముల సత్యనారాయణ, అల్లీపూర్ %జూఖుఎం% ఛైర్మన్ రాజలింగం, మాజీ MPTCలు మోర విజయలక్ష్మీ వెంకటేష్, మందుల శ్రీను, మాజీ సర్పంచ్ నీరటి శ్రీను,మండల ఉపాధ్యక్షులు అనుమల్ల మహేష్, నాయకులు , జాన గంగాధర్, సాగర్ రావు, పడాల సత్యం, ఎర్రవేణి తిరుపతి, సాయిరెడ్డి,నీలి రమేష్, రాంప్రసాద్ ,సుతారి తిరుపతి,వెంకటేష్ నాయక్, ముదం శ్రీను, జలపతిరెడ్డి,నరేష్ , మహేష్ , సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**78 యూనిట్ల రక్త సేకరణ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (జనం సాక్షి)**తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో ఆదివారం కర్షక్ బిఎడ్ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయ్యిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు పదివేలకు పైగా ఉన్నారని అలాంటి చిన్నారులకు 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉందని ఇటీవల కాలంలో రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు లేకపోవడంతో చిన్నారులకు కావలసిన రక్తం దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సూచనల మేరకు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని,ఈ శిబిరంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న రక్తదాతలు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం జరిగిందని రక్తదానం చేసిన రక్తదాతలకు, సహకరించిన కళాశాలల యజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటివరకు 4000 వేల యూనిట్లపైగా రక్తాన్ని తలసేమియా చిన్నారులకు అందజేసి దేశంలోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో



కామారెడ్డి రక్తదాతల సమూహానికి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ లకుచోటు దక్కడం జరిగిందని ఈ విజయానికి కారణం రక్తదాతలు ,మీడియా ప్రతినిధులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,కిరణ్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,ఆర్కె విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి,శ్రీ ఆర్యభట్ట విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ దత్తాద్రి,సత్యనారాయణ హనుమంతరావు,విజయ్ కుమార్, నరేందర్ గౌడ్,రక్తదాతలు నిశాంత్ రెడ్డి,అంజల్ రెడ్డి, సాయికు మార్,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# గోరంటాలలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట అక్టోబర్ 20 జనం సాక్షి**గంభీరావుపేట లో ని గోరంటాల గ్రామ ంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యండి హమీద్ గారి ఆధ్వర్యంలో గోరంటాల జి రాజయ్య అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్లో అయినటువంటి ఖర్చు 29 వేల రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది , ఈ సందర్భంగా లబ్ధిదారుడు జి రాజయ్య కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు, హమీద్ గారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని వారన్నారు, గత ప్రభుత్వాలు నిరు పేదలు సీఎంఆర్ఎఫ్ లబ్ధి కోసం అర్జీ పెట్టుకుటే టిఆర్ఎస్ పార్టీ వారిని ఏనాడూ పట్టించుకోలేదు దరఖాస్తు పేపర్లను కుప్పలు కుప్పలుగా మూలన పడేసి వారి స్వలాభావం కోసం వారి కమిషన్ల కోసం కక్కుర్తి పడుతూ నిరుపేదలను అనేక ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలను ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలను బడుగు బలహీన వర్గాలను హక్కున చేర్చుకుని వారు దరఖాస్తు చేసుకున్న సీఎంఆర్ ఎఫ్ నిధులను వెంట వెంటనే లబ్ధిరులకు చేకూర్చే విధంగా ప్రజాపాలన సాగుతుందని సగర్వంగా తెలియజేస్తున్నాను అని వారన్నారు అలాగే ఇదివరకు ఆరోగ్యశ్రీ రెండు లక్షలకు పరిమితం ఉండడాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షలకు పెంచి నిరుపేదలకు అండదండగా ఉన్నదని భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో హమీద్ గారితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బుచ్చి గారి అంజయ్య పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శంకర్ ప్రసాద్ అస్లాం మంత్రి అంజయ్య బంగ్లా రాజు గౌడ్ జంగం రాజులు కుక్కురాజం యాదగిరి పిఏసిఎస్ అంజిరెడ్డి శ్రీనివాస్ పోతు దేవయ్య పవన్ సోను, మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్శ్రేణులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబోమ్మ దహనం



**కామారెడ్డిబ్యూరో,అక్టోబర్20 (జనంసాక్షి)**:రైతులకు గడిచిన వర్షాకాలం రైతు బందు డబ్బులు వేయమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన వాఖ్యల నేపథ్యంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటిఆర్ ఆదేశాల మేరకు కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు యం.కె.ముజీబోద్దీన్‌ల ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబోమ్మను దహనం చేశారు.ఈ కార్యకమ్రంలో పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి,గట్టగొని గోపిగౌడ్,కౌన్సిలర్లు గరిగంటి లక్ష్మీనారాయణ,నజీరోద్దీన్, కృష్ణాజిరా వు,కాసర్ల స్వామి, కుంబాల రవియాదవ్,బల్వంత్ రావు,భానుప్రసాద్, మల్లేష్‌యా దవ్,సుమిత్ర ానంద్,రావుల గంగాధర్,దుబ్బాక ప్రసాద్,లద్దూరి కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఉపాధ్యాయుల సమస్యలపై వినతి



**కామారెడ్డిబ్యూరో,అక్టోబర్20(జనంసాక్షి):** తపాస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి కి కామారెడ్డి జిల్లా తపస్ కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన ఉపాధ్యాయ సమస్యలపై ఆదివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు పుల్గం రాఘవరెడ్డి మాట్లాడుతూ జూలై 2022 నుండి ఇప్పటి వరకు మంజూరు కానీ 5 డిఎలు,నూతన పిఆర్సి,ఈ కుబేర్‌లో పెండింగ్ బిల్స్ మంజూరు చేయాలన్నారు.జీవో 317 ఉపాధ్యాయుల సమస్య పరిష్కారించాలన్నారు.మోడల్ స్కూల్ పనిచేస్తున్న ఉపాధ్యాయు లందరికి పదోన్న తులు, 010పద్దు ద్వారా వేతనాలు,అవర్ బెస్ట్ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు.వివిధ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవించాలన్నారు.ఈ కార్యకమ్రంలో తపస్ జిల్లా అధ్యక్షుడు రాఘవరెడ్డి,ప్రధానకార్యదర్శి ,రాష్ట్ర బాధ్యులు,మేక రాంచందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (జనంసాక్షి)** .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఎన్నో బూటకపు హామీలు ఇచ్చి ప్రభుత్వం గద్దెనెక్కిందని మాజీ జెడ్పిటిసి మేకల రవి అన్నారు. ఆదివారం వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రైతులకు రైతు బంధు ను విడుదల చేయాలని కోరుతూ రోడ్డుపై బైటాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించమన్నారు. అబద్ధపు హామీలతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు బిఆర్ఎస్ నాయకులు బూర బాబు,ఆర్ సి రావు, మాజీ సర్పంచులు కొండపల్లి రాజేశం,అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం



**గోదావరిఖని, జనం సాక్షి**స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రామ గుండం కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై మాట్లా డుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎల క్షన్ కోసం గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసిన వారి డాక్యుమెంట్స్ ( ఆధార్ కార్డు ,డిగ్రీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఓటర్ ఐడి కార్డ్ )తీసుకొని వారి ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రతి ఒక్క డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరూ అన్ని డివిజన్లో తిరిగి తీసుకోవాలని..అలాగే రాబోయే కార్పొరేటర్ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి డివిజన్లో తిరుగుతూ రామగుండం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా చెప్పాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# నిజాయితీతో పని చేస్తేనే రాణింపు

## బదిలీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజుల



**గోదావరిఖని, జనం సాక్షి:** క్రమశిక్షణ .నిజాయితీ తో పనిచేస్తే ఏ రంగం లోనైనా రాణించవచ్చని పెద్దపల్లి కి బదిలీ అయినా గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజుల అన్నారు.ఈ మేరకు శనివారం రాత్రి గోదావరిఖని మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్ ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆమె ముఖ్య అతి థి గా హాజరై మాట్లాడారు. వృత్తిలో ,మెళకువలు,నిబద్ధత న్యాయవాదులకు ఎంతో అవసం^మని అన్నారు.జూనియర్ న్యాయవాదులు వృత్తిలో రాణించాలంటే నిరంతరం కోర్ట్ ప్రొసీడింగ్స్ ను పరిశీలించి,సీనియర్ న్యాయవాదుల సలహాలను పాటించాలన్నారు.అనంతరం ఆమెను బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనం గా సన్మానించి ,శాలువా,మెమెంటో తో సత్కరించారు.బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్,ఏజీపీ నడిపెల్లి కిషన్ రావు ,గోదావరిఖని సబ్ డివిజన్ ఏసీపీ మడత రమేష్ ,బార్ అసోసియేషన్ ప్రతినిధులు రాముటెంకి శ్రీనివాస్,గోశిక ప్రకాష్ గుజ్జేటి సత్యనారాయణ,పులిపాక ప్రవీణ్ కుమార్, దూడపాక లింగస్వామి,ఇరుగురాల మహేందర్ ,ఎం.వరలక్ష్మి,సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు సి హెచ్ శైలజ,సిరిగ సంజయ్ కుమార్,పెట్టమ్ శ్రీనివాస్,పూర్మ శ్రీనివాస్ ,ఏలేశ్వరం చంద్రమౌళి,గుర్రాల రాజేందర్ ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వీణవంక అక్టోబర్ 20 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన బైకాని లింగమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.శనివారం రోజున శంకరపట్నం మండలంలోని మెట్టుపల్లి ఉన్నత పాఠశాలలో 1999-2000 పదవ తరగతి విద్యా సంవత్సరంలో విద్య అభ్యసించిన చిన్ననాటి తోటి మిత్రులు మృతి చెందిన బైకాని లింగమూర్తి వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో వారి నివాసంలో నిర్వహించిన దశ దిన కర్మలో పాల్గొని మృతి చెందిన తోటి మిత్రుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని తోటి మిత్రుల చొరవతో 32,116/ రూపాయలు.ఆర్థిక సాహయం ఎవరికి తోచినంత వారు సహాయం అందించి వారి ఔన్నత్యాన్ని చాటుకున్నారు. సమస్త ప్రాణ కోటిలో సైతం తనువు నీడను విడిన స్నేహం అనే బంధం నిన్ను విడదు అనడానికి ఇదే ఒక ఆదర్శం అలాగే చిరకాలం నిలిచిపోతుందని దీనికి ఆదర్శం.తను ప్రతి గుండెలో నిలిచిపోవడానికి ఏళ్లు పట్టకపోవచ్చు కానీ జీవించిన కొద్ది కాలంలోనే అనేకమంది మనసును గెలుచుకోన్నాడు.తాను లేకున్నా తన కుటుంబానికి ధైర్యాన్నిచ్చే దిశగా తనతో చదువుకున్న సన్నిహిత్యం ఉన్న ప్రతి ఒక్కరి గుండెని కదిలించేసింది.ఈ బైకానీ లింగమూర్తి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడానికి కదిలి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపిన తోటి మిత్రులు.వారి వెంట తోటి మిత్రబృందం తరిగొప్పుల సంపత్. గొట్టే అర్జున్.బాలసాని సంపత్. తాళ్లపల్లి సుధాకర్.గాజుల రాజు.గొట్టే రంజిత్.కుడికాల రమేష్. దొంగల తిరుపతి.తాళ్లపల్లి రాజు.తోపాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పూర్వ విద్యార్థుల అలయ్ బలాయ్

**ఆర్మూర్, అక్టోబర్ 20 ( జనం సాక్షి):**వేల్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరం లో 10వ తరగతి చదువుతున్న పూర్వవిద్యార్థులు ఆదివారం అలయ్ బలాయ్ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందోత్సహాల మధ్య గడిపారు. స్నేహితులు గత 35 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం అలాయ్ బలాయిని ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరు ఒకరికొకరి సమస్యలను అడిగి తెలుసుకుని ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆర్థికంగా సామాజికంగా సహాయాన్ని చేసుకోవడం వారి స్నేహానికి ప్రతీక గా నిలుస్తున్నారు. వీరి స్నేహాన్ని చూసి ఇతరులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుంటున్నారు.



## రుణమాఫీ రైతు భరోసా ఇచ్చేవరకు కాంగ్రెస్ ను వదిలేది లేదు మాజీ ఎంపీపీ శరత్ రావు

**ముస్తాబాద్ అక్టోబర్ 20 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం రైతు భరోసా అందించాలని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు సందర్భంగా మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఎన్నికల్లో ప్రజలకుఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరితమైన హామీలు ఇచ్చే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీని దుయ్యబట్టారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూర్చున్నారని విద్యారంగం సమస్యలను గాలికి వదిలేసారని చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలను పార్టీ గాలికి వదిలేసిందే మండిపడ్డారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా. పూర్తి స్థాయిలోరుణమాఫీ చేయాలని అటు రైతుల ప్రజల పక్షాన ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి



నరసింహారెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య మాజీ జెడ్పి కోఆప్షన్ సర్వర్ పాష. మాజీ ఏఎంసీ చైర్మన్ కొమ్మేట రాజమల్లు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు. చెవుల మల్లేశం, నల్ల నర్సయ్య కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మనోహర్, యూత్ అధ్యక్షులు శీలం స్వామి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు నవాజ్, మైనార్టీ నాయకులు జాంగిర్ బిఆర్ఎస్ నాయకులు కోడె శ్రీనివాస్ తాడేపు ఎల్లం తాడేపు అనిల్ కొత్తపెల్లి నారాయణ, బానుక నాగరాజ్, సుంచు సుధాకర్. సుంచు శ్రీను. సుంచు రాజు. శరయ్య పల్లె సత్యం, ముక్కు మల్లయ్య, శంకర్, పద్మా రెడ్డి నర్సింలు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు. రైతులు అభిమానులు. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి నిలదీయండి

### తోట ఆగయ్య.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు




**రాజన్న సిరిసిల్ల బ్యూరో. అక్టోబర్ 20 (జనంసాక్షి)** రైతుబంధు విషయాల్లో ఇచ్చిన హామీని అమలు చేయని కాంగ్రెస్ నాయకులను రైతులు గల్లా పట్టి నిలదీయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపు మాటలతో రైతులను మభ్యపెట్టి అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వాన్ని నిందిస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతు భరోసా, రైతుబంధు విషయంలో ఖరీఫ్ సీజన్ ముగిసిన ఇప్పటికీ రైతులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బోనస్ ఎటు పోయిందని మండిపడ్డారు. మొదట్లో రైతుల పండించిన పంటలకు 500 బోనస్ ఇస్తామని చెప్పి తర్వాత సన్న వడ్ల కు మాత్రమే ఇస్తామంటూ దాటవేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే కాంగ్రెస్ చోట మోట నాయకులను గల్లా పట్టి నిలదీసి అడగాలని రైతులను కోరారు. బిజెపి నాయకులు బండి సంజయ్ తీరుపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి ఏమేం కావలో తెచ్చే విషయలపై దృష్టి పెట్టాలని ఎంపీగా గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి హామీల విషయంలో రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మ్యాన రవి, ఎడవల్లి వెంకటరమణరావు, రాజిరెడ్డి, కుంభాల మల్లారెడ్డి, జాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులకు అవగాహన



**ఆర్మూర్, అక్టోబర్ 20 ( జనం సాక్షి):**డిగ్రీ విద్యాభ్యాసం పూర్త యిన తర్వాత ఉన్నత చదు వుల కోసం విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులకు కానా కాస్మోస్ డైరెక్టర్ సురేందర్, సీఈవో రమేష్ కుమార్ అవ గాహన కల్పించారు. ఆర్మూర్ పట్టణంలోని విద్యానగర్ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం కానా కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు విదేశాలకు ఏ విధంగా వెళ్లాలి, ఏ ఏ యూనివర్సి టీలలో విద్యభ్యాసం చేయాలనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విదేశాలలోని యూనివ ర్సిటీల గురించి అవగాహన ఉండదు కాబట్టి తాము ఆర్మూర్ కు వచ్చి ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు.ే విద్యార్థులు స్కాలర్ షిప్ లు ఎలా పొందాలి, బ్యాంక్ నుంచి రుణం పొందే వివ రాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. విదేశాల్లోని ఏఏ యూనివర్సిటీలలో ఏ ఏ కోర్సులు ఉంటాయో చెప్పడం జరుగుతుం దన్నారు. బడ్జెట్ బట్టి ఆయా కోర్సులను ఎలా చేయాలో సూచిస్తా మన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇంజనీరింగ్, బి బి ఏ, నర్సింగ్, బిపిటి హొటల్ మేనేజ్మెంట్, బీఎస్సీ కంప్యూటర్స్, బీకాం కంప్యూ టర్స్ చదువుకున్న విద్యార్థులు ఏ దేశం వెళితే బాగుంటుందో సూచి స్తున్నా మన్నారు. ఆయా దేశాలలో ఏ కోర్సులు చేయాలన్న దానిపై అవగా హన కల్పిస్తామన్నారు. చేపూర్ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశా లకు చెం దిన విద్యార్థులతో పాటు మరో 25 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో దీపక్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు భేష్ మనాలి రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనం సాక్షి:**సురేఖ హాస్పటల్ నిర్వాహకులు లక్కం భిక్షపతి సౌజన్యంతో.. కాంగ్రెస్ పార్టీ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా నిర్వహణలో ఆదివారం ఎన్టీపీసీ పీకే.రామయ్య కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే సతీమణి మానాలి ఠాకూర్ హాజరై ఆసిఫ్ పాషా , లక్కం భిక్షపతి తో కలిసి హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపులో లైఫ్ లైన్ హాస్పటల్ డాక్టర్లు లక్కం శ్రీలత, అజయ్ కుమార్, హాస్పట ల్ డాక్టర్ స్పందన, డెంటల్ డాక్టర్ పాల్గొని జనరల్ ఫిజీషి యన్, కంటి, స్త్రీలకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 2వ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్, డాక్టర్ లక్ష్మీవాణీ, లయన్స్ క్లబ్ బాధ్యులు వి. ఏల్లప్ప, తోపాటు డివిజన్ ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే అమలు చేయాలి

**గంభీరావుపేట అక్టోబర్ 20 జనం సాక్షి** మండల కేంద్రంలోని అమరవల్ల సూపం దగ్గర ఈరోజు బి ఆర్ ఎస్ నాయకులు రైతు భరోసా వెంటనే అమలు చేయాలని ధర్నా చేపట్టారు ఇందులో భాగంగా మండల అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ రైతు భరోసా ఇస్తామని చెప్పి మభ్యపెడుతున్నారంటూ మోసం చేస్తున్నారని రైతు భరోసా వెంటనే అమలు చేయాలని ధర్నా చేపట్టారు ఇందులో చెస్ డైరెక్టర్ నారాయణరావు దయాకర్ రావు మాజీ జెడ్పిటిసి లక్ష్మణ్ మాజీ ఎంపిటిసి దేవేందర్ సీనియర్ నాయకులు సతీష్ కిషన్ రావు కుతుబ్ విజేందర్ గందరపు రాజు ఎగదండి సామి మిను నారాయణ రాజు టిఆర్ఎస్ నాయకులు ధర్నాలో పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ రాస్తారోకో

## రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు మాజీ ఎంపీపీ బాలాజీ రావు ధ్వజం



**సుల్తానాబాద్,అక్టోబర్ 20(జనంసాక్షి) :** అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చాలని మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు డిమాండ్ చేశారు. ఆదివారం బి ఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు మాజీ ఎంపీపీ పాల రామారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో చేర్చిన హామీలన్నిటిని కాంగ్రెస్ పార్టీ అమలు చేయక విస్మరించారని ఆరోపించారు. రైతు భరోసా ఇంది రమ్మ ఇండ్లు పింఛన్లు తదితరు సంక్షేమ పథకాలు ఇంకా అమలు కాలేదని ధ్వజమెత్తారు. ఆచరణకు అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని ప్రజలంతా గమనిస్తున్నారని వారు పేర్కొన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ కూడా పూ ర్తిస్తాయిలో అమలు కాలేదని ప్రతి ఒక్కరికి రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి తీరాలని వారు డిమాండ్ చేశారు. రేషన్ కార్డులతో పాటు సంక్షేమ పథకాలాన్ని అమలు చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నేతలు దీకొండ భూమేష్ గొట్టం మహేష్,బాబురావు కనవేన సతీష్, కాంపల్లి రాజు,వేయికళ్ల నరేందర్ సాజిత్ గాజుల అరుణ్ సూర శ్యామ్ తో పాటు తిప్పారపు దయాకర్ మొల్గురి అంజయ్య గౌడ్, తోట వెంకటేష్, గెల్లు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## సంకష్టహర చతుర్థి.. విఘ్నేశ్వరున్ని దర్శించుకున్న భక్తులు



**మంథని, (జనంసాక్షి) :** సంకష్ట హర చతుర్థి పర్వదినమున పురస్కరిం చుకొని ఆదివారం శ్రీ విఘ్నేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని పట్టణం లోని శ్రీ మహాగణపతి దేవాలయంలో భక్తు విశేశ సంఖ్యలో స్వామివారి దర్శించుకున్నారు. భాద్రపదమాసంలో శుద్ధచతుర్థినాడు మాత్రమే వినాయక పూజ చేస్తే చాలా శ్రేష్టమైనది. వాస్తవానికి ప్రతి నెలలో వచ్చే రెండు చతుర్థులు వినాయకునికి పూజ చేయాలి. పూర్ణిమ తరువాత వచ్చే కృష్ణ చతుర్థి రోజున చేసే వినాయక పూజను సంకష్టహర చతుర్థినాడు చేసే వినాయక పూజను సంకష్టహర చతుర్థి అని వ్యవహరిస్తారు .సంకష్ట హర చతుర్థి రోజు ఉపవాసము ఉంటే అన్ని రకముల కష్టములను పోగొట్టి శుభ లాభములను కలిగించును. గణనాథునికి ఇష్టమైన ఉండ్రాళ్లు మొదలైన వానిని నివేదించాలి. గణపతికి చంద్రునికి చతుర్థీ తిథికి రోహిణీ నక్షత్రానికి అర్ఘ్యం యీయవలెను. గణపతి అనుగ్రహం చేత సర్వకార్యాలూ అన్ని సంకటాలూ దూరమవుతాయి.

## పెద్దపల్లి జిల్లాలో 32వేల సభ్యత్వ నమోదు

### జిల్లా సభ్యత్వ కన్వీనర్ వెంకట రమణ

**గోదావరిఖని, జనం సాక్షి:** పట్టణంలోని 25వ డివిజన్ , 26వ డివిజన్లో బిజెపి సభ్యత్వాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా సభ్యత్వ కన్వీనర్ వెంకటరమణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 32వేల బిజెపి సభ్యత్వం పూర్తి చేశామని భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం కోసం గాను పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పెద్దపల్లి జిల్లాలో లక్ష సభ్యత్వం లక్ష్యంగా చేపట్టి ఇప్పటివరకు 33 వేల సభ్యత్వాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలియజేసారు. యువకులతో పాటు వృద్ధులు సైతం బిజెపిలో చేరుతుండడంను బట్టి చూస్తే రాబోయే రోజులలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టంగా గోచరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోడూరు రమేష్, గజ్జల భాస్కర్, దండు పవన్, పులి విష్ణువర్ధన్ రెడ్డి , శేఖర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (జనం సాక్షి)**రైతులకు గడిచిన వర్షకాలం రైతు బంధు డబ్బులు వేయమని నిన్న ప్రభుత్వం తరపున వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రైతులను మోసం చేస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు కామారెడ్ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యంకె ముజిబోద్దీన్ అదేశాల మేరకు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఇట్టి దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, గట్టగోని గోపిగౌడ్, కుంబాల రవియావవ్, కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మినారాయణ, నజీరోద్దీన్, కృష్ణాజిరావు, కాసర్ల స్వామి, బల్వంత్ రావు,యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్ పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు ఆదివారం కామారెడ్డి పట్టణంలోని 38,వ వార్డులో నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి. కామారెడ్డి పట్టణంలోని 38వ వార్డులో నీటి సమస్య ఉందని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోని, వార్డ్ కౌన్సిలర్.చాట్ల రాజేశ్వర్, పంపరి లత శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావును కలిసిన నూతన ఏజీపి దూడం ఆంజనేయులు



**సుల్తానాబాద్,అక్టోబర్ 20(జనంసాక్షి) :** సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతనంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకమైన సీనియర్ న్యాయవాది దూడం ఆంజనేయులు ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే విజయ రమణారావు కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, మాజీ జడ్పీటిసి మినుపాల స్వరూప ప్రకాశరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వెగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ నాయకులు కుమార్ కిషోర్, అమిరిశెట్టి తిరుపతిలకు ఏజిపి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నయ్యగౌడ్‌కు అభినందనల వెల్లువా

### చిన్ననాటి పదవ తరగతి మిత్రుల సన్మానం



**సుల్తానాబాద్,అక్టోబర్ 20(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్గా నియామకం కావడంతో చిన్ననాటి పదవ తరగతి బ్యాచ్ మిత్రులు అన్నయ్య గౌడ్ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజులలో అంతటి అన్నయ్య గౌడ్ రాజకీయ రంగంలో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని కోరారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పదవి కి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు ఉన్న ప్రభాకర్ ఎమ్మెల్యేలు విజయ రమణారావు లక్ష్మణ్ కుమార్ మక్కాన్సింగ్ తదితరులకు కృతజ్ఞతలుతెలిపారు.లఈకార్యక్రమంలోపళ్ళఎస్పైనారాయణ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్,అక్టోబర్ 20(జనంసాక్షి) :** చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరు కాగా, నూతనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియామకం అయిన అంతటి అన్నయ్య గౌడ్ కాబోయే మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటస్వామి అన్నయ్య గౌడ్ ను ప్రకాష్ రావును అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ అన్నయ్య గౌడ్ ప్రకాష్ రావుతో గత కొన్ని సంవత్సరాలుగా దగ్గరికి పరిచయాలు ఉన్నాయని మా తండ్రి కీర్తిశేషులు వెంకటస్వామి తాను ఎంపీగా పోటీ చేసినప్పుడు నా విజయానికి కృషి చేశారని గుర్తు చేశారు.

## మధ్యాహ్నం భోజన వర్కర్లకు వెంటనే 10000 చెల్లించాలి కడారి సునీల్ డిమాండ్



**సుల్తానాబాద్,అక్టోబర్ 20(జనంసాక్షి) :** మధ్యాహ్న భోజన వర్కర్లకు వెంటనే పదివేల రూపాయలు చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ డిమాండ్ చేశారు. ఆదివారం జనరల్ బాడీ సమావేశం లావణ్య అధ్యక్షతన జరగగా కడారి సునీల్ హాజరై మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ సరిపోక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మధ్యాహ్నం భోజన వర్కర్ల సమస్యను పరిష్కారం చేయాలని కడారు సునీల్ కోరారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను చేస్తామని హెచ్చరించారు.

# చదువుతోపాటు క్రీడలు ముఖ్యం

### పెద్దపల్లి జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ కొమ్రోస్ శ్రీనివాస్

### ఉమ్మడి జిల్లా ఫుట్ బాల్ విజేత పెద్ద పల్లి జట్టు




**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 20 (జనంసాక్షి) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని పెద్దపల్లి జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ కొమ్రోస్ శ్రీనివాస్ సూచించారు. ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలురు బాలికలు ఫుట్ బాల్ టోర్నమెంట్ స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో టోర్నమెంట్ నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించి మాట్లాడారు. చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని ఏదో ఒక క్రీడలో నిత్యం సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పెద్దపల్లి బాలురు జట్టు, కరీంనగర్ జట్టుపై పోటీ పడగా 2-1 స్కోర్‌తో ఉమ్మడి జిల్లా పెద్దపల్లి జట్టు విజయం సాధించిందన్నారు. అలాగే బాలికల విభాగంలో పెద్దపెల్లి జట్టుపై కరీంనగర్ బాలికల జట్టు విజయం సాధించి ట్రోఫీని అందుకుంది. ఈ టోర్నమెంట్ పెద్దపెల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల బాల బాలికల జట్లు పాల్గొన్నాయి. సుమారు 170 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల దామోదర్ రావు, స్పందన హెచ్ఎం రవీందర్‌రావు, ట్రస్మా ఉపాధ్యక్షులు టంగుటూరి రాజయ్య, శంకరయ్య, నక్క శ్రీనివాస్, సోమశేఖర్, సత్యనారాయణ, వివిధ జిల్లా పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## ఈత చెట్టు నుంచి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గర్రెపల్లి వెంకటేష్ అనే గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. గీత వృత్తిలో భాగంగా ఆదివారం ఈత చెట్టు పైకి ఎక్కి ఈత కల్లు దించే సమయంలో తాను ఎక్కిన నిచ్చెన జారిపడటంతో అదుపుతప్పి క్రింద పడిపోయాడు. దీంతో అతని నడుముతో పాటు ఎడమ చెయ్యికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. కాగా వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గర్రెపల్లి వెంకటేశంకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించాలని గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నరసయ్య గౌడ సంఘం నాయకులు గుండారం గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఆచరణలో అమలు కాని హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆరోపిస్తూ.. ఇప్పటికైన ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. కమాన్పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆఆదివారం బీఆర్ఎస్ నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. గ్యారెంటీల పేరిట వారంటీలేని పథకాలను ప్రచారం చేసి ప్రజలను తీవ్ర మోసానికి కాంగ్రెస్ పార్టీ గురి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు నీలం శ్రీనివాస్, పెండ్లి నారాయణ, కొయ్యడ శంకర్ గౌడ్, మధునయ్య, ఆకుల గట్టయ్య, తోట రాజ్కుమార్, బొంతల ఓదెలు, ఎద్దు రాజయ్య, చొప్పరి శ్రీనివాస్, పొట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు

**పిట్లం,అక్టోబర్20,(జనం సాక్షి)** మండల కేంద్రంలో గల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.సంకష్టహర చతుర్థి సందర్భంగా ఉదయం గణపతి హెూమం,సాయంత్రం వినాయకుడికి అభిషేకాలు అనంతరం హారతితో పాటు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.సంకష్టహర చతుర్థి వేడుకలు ప్రతి నెల ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## హైదరాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయానికి మంచిర్యాల మహిళ అఘోరీ



**రామగిరి, జనం సాక్షి** సికింద్రాబాద్ మొండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని కాలితో తన్ని ధ్వంసం చేసిన ఘటన హిందువులకు ఆగ్రహాన్ని తెప్పించిన సంగతి పాఠకులకు తెలిసిందే. కొద్ది రోజుల క్రితం అమ్మవారి విగ్రహాన్ని పునబీప్రతిష్టించి శాంతి పూజలు యాగాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసరగుట్టలో మహిళ అఘోరీ ప్రత్యక్షమయ్యారు. శ్రీ భవాని శివ దుర్గా సమేత రామలింగేశ్వర స్వామికి స్వయంగా తన చేతులతో భస్మాభిషేకం చేశారు. అంతకుముందు విగ్రహ ధ్వంసానికి గురైన సికింద్రా బాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ గుడికి వచ్చిన అఘోరీ ప్రత్యేక పూజలు నిర్వహించి, హెూమం చేసి ఆలయ సంప్రోక్షణ చేపట్టారు. ఒంటి కాలిపై నిలబడి పూజలు చేశారు.తనను కలిసిన మీడియా తో మహిళా అఘోరీ మాట్లాడుతూ.. తన విశేషాలను వెల్లడించారు. తన స్వస్థలం మంచిర్యాల అని, ఏడేళ్ళ వయసులో తన గురువు అఘోరీ దీక్షను ఇవ్వడంతో హిమాల యాలకు వెళ్లిపోయానని, ప్రస్తుతం 27ఏళ్ళని, తాను 18శక్తి పీఠాలు, 12జ్యోతి ర్లింగాలు దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. అఘోరీ, నాగసాధు రెండు దీక్షలను తాను పూర్తి చేశానన్నారు.ఏండ్ల తరబడి హిమాలయాల్లో తపస్సులో ఉన్న తమకు అందరి మాదిరిగా చదువుకునే అవకాశం లేదని, అయితే దైవ కృపతో దేశంలోని ప్రముఖ భాషలను అర్థం చేసుకోగలుతానని, మాట్లాడుతానని వెల్లడించారు. గురువు అనుమతితో సనాతన ధర్మ పరిరక్షణకు హిమాలయాల్లోని కేదార నాథ్, కైలాష్ పర్వతాలను వీడి జనసంచారంలోకి వచ్చి ఐదేళ్ళుగా దేశంలో పర్యటిస్తున్నానని తెలిపారు. మరో 25సంవత్సరాలు మాత్రం తన దేహం భూమి పై ఉంటుందని అప్పటిదాక సనాతన ధర్మ సంరక్షణకు పాటుపడుతానని తెలిపారు.తన స్వస్థలం తెలంగాణలో మంచిర్యాల అని చెప్పు కొచ్చింది, ఈ తెలంగాణలో పర్యటించడం ఆనందంగా ఉందని, శక్తి పీఠాల్లో జోగులాంబ అమ్మవారు ఈ ప్రాంతంలో ఉండటం గొప్ప విషయమన్నారు. పర్యటన గుజరాత్ లో కొనసాగు తుందన్నారు

# గంజాయి పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు

### ఇద్దరిని అరెస్ట్ చూపించిన సీఐ ఇంద్రసేన రెడ్డి




**గోదావరిఖని, జనం సాక్షి:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్రగ్ నిర్మూలన కార్యక్రమాన్ని చేపడుతున్నది చేపట్టి నిర్మూలన కార్యక్రమానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థను సన్నద్ధం చేస్తున్న క్రమంలో మన గోదావరిఖని పట్టణంలో గంజాయి .. డ్రగ్స్ అనేవి లేకుండా చేయాలని కృత నిశ్చయంతో గోదావరిఖని పోలీస్ పనిచేస్తున్నారు. దానిలో భాగంగానే ఇప్పటివరకు (3) గంజాయి కేసులు పెట్టి 24 మంది గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది. వారి దగ్గర నుండి 16 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగింది. అదేవిధంగా గంజాయి తాగుతున్న 43 మంది యువకులను గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఇలా చేస్తున్న క్రమంలో ఈ నెల 19న పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఇద్దరు యువకులు బైక్ పైన వచ్చి మిలీనియం క్వార్టర్స్ ఏరియాలో చెట్ల మధ్యలో రాత్రి 9 గంటల సమయంలో సిగరెట్ తాగుతూ అందులో గంజాయి పెట్టి త్రాగుతున్నారని గమనించి వారిని పట్టుకోవడం జరిగింది. వారి దగ్గర నుండి 80 గ్రాముల గంజాయిని, బైక్,రెండు సెల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగింది. వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అందులో ఒక వ్యక్తి హైదరాబాద్ బాలానగర్ లోని ఒక వ్యక్తి దగ్గర 250 గ్రాముల గంజాయిని తీసుకొచ్చినాడని దానిలో నుండి ఇద్దరు వ్యక్తులు కలిసి డే బై డే తాగుతున్నారని ఒప్పుకున్నారు. వీరి పైన కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది. వీరు ఎవరికి అమ్మినారు ఎక్కడి నుంచి తీసుకొచ్చినారు అనే దాని పైన విచారణ కొనసాగుతున్నది . వీరికి తప్పనిసరిగా శిక్షపడే విధంగా చర్యలు తీసుకుంటాము. అందరికీ పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి.. ఎవరైనా గం జాయి తీసుకొచ్చినా, అమ్మినా, కొని త్రాగినా.. వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తు న్నాము. గతంలో మాదిరిగా కౌన్సిలింగ్ లాంటి ఇవ్వడం ఉండదు, నేరుగా కేసులు నమోదు చేసి వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తల్లిదండ్రులు, పెద్దలు మీ పిల్లల యొక్క ప్రవర్తన పైన, వారి నడవడిక పైన శ్రద్ధ వహించాలని వారు చేస్తున్న కార్యక్రమాలు అనుమానంగా ఉంటే తప్పనిసరిగా మందలించాలని అవసరమైతే పోలీసు కు సమాచారం ఇవ్వాలని తెలియజేస్తున్నాము పోలీస్ పోలీసులకు అందరు సహకరించి మన ప్రాంతంలో డ్రగ్స్ రహిత, గంజాయి రహిత ప్రాంతంగా విజ్ఞప్తి చేస్తున్నామని సీ ఐ ఇంద్రసేన్ తెలిపారు.

## డాక్టర్ చెగొండ శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి




**జమ్మికుంట, అక్టోబర్ 20 (జనంసాక్షి):**హుజురాబాద్ ప్రాంతీయ హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ చెగొండ శ్రీనివాస్ పేద రోగుల బాగోగులు పట్టించుకోకుండా తన డ్యూటీ టైములో వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో హాజరు వేసుకొని డ్యూటీ వదిలిపెట్టి డబ్బు సంపాదనే ధ్యేయంగా జమ్మికుంటలో ఉన్నటువంటి తన సొంత హాస్పిటల్ అయినటువంటి వరుణ్ సాయి ఆర్థోపెడిక్ లో ఓ పి చూస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము అన్నారు. ఆదివారం రాము పాత్రికేయులతో మాట్లాడుతూ నా ఆరోగ్య రీత్యా హుజురాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి నిన్న సుమారు ఒకటిన్నర గంటలకు రాగా అక్కడ ఉన్న సిబ్బందిని డాక్టర్ ఎక్కడ ఉన్నారు అని అడగగా ఏమో అండి మాకు తెలియదు డాక్టర్ వస్తారు మీరు వెయిట్ చేయండి అని చెప్పారు. నేను డాక్టర్ ఎక్కడ ఉన్నాడని నాకు తెలిసిన వారి ద్వారా సమాచారం తెలుసుకోగా జమ్మికుంట లోని తన సొంత హాస్పిటల్ అయినటువంటి వరుణ్ సాయి ఆర్థోపెడిక్ లో ఓపి చూస్తున్నారని తెలియ వచ్చింది. వెంటనే డీసీహెచ్ఓ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా సాయంత్రం 6:00 గంటలకు వచ్చిన డాక్టర్ వచ్చి పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ, నాతో వ్యంగ్యంగా మాట్లాడుతూ, నన్ను దుర్భాషలాడుతు నువ్వు డి సి హెచ్ ఓ కి ఫోన్ చేసి నా పైన ఫిర్యాదు చేస్తావా ఇక్కడి నుండి బయటికి వెళ్లి పో అని గట్టిగా అరుస్తూ నువ్వు ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో,ఎం చేసుకుంటావో చేసుకో అని వెళ్ళిపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ చేయవలసిన డాక్టర్ డ్యూటీ సమయంలో తన సొంత హాస్పిటల్ నిర్వహిస్తూ డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టుకొని పేద ప్రజలకు వైద్యం చేయవలసిన డాక్టర్ జీతం కొరకు నామమాత్రంగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారని వెంటనే ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ హాస్పిటల్ సూపరి%శీ%టెండెంట్ పై అలాగే డ్యూటీ డాక్టర్ చెగొండ శ్రీనివాస్ పై శాఖపరమైన చర్యలు తీసు కోవాలన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ సీఎంఓ కి,తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్యాశాఖ మంత్రి కి , కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని అన్నారు.తదుపరి హుజురాబాద్ ప్రాంతీయ ఆసుపత్రి ముందు నిరసన తెలుపారు.

## పదవ తరగతి 1999- 2000 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వీణవంక అక్టోబర్ 20: (జనం సాక్షి)** వీణవంక మండలంలోని వీణవంక స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పదవ తరగతి 1999–2000 సంవత్సర బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ...విద్యార్థులకు మేము చెప్పిన చదువులు ఇంతమంది ప్రయోజకులు అయినారు అంటే మాకు చెప్పుకోవడానికి కూడా గర్వంగానే ఉంటుందని మేము చెప్పిన చదువును విద్యార్థులు శ్రద్ధగా విని చదివి ఇంత మంచి ప్రయోజకులు తో పాటు మంచి మంచి స్థాయిలో ఉంటే ఉపాధ్యాయులకు ఆనందంగా ఉంటుందని వారన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. సుమారు 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరు పదవ తరగతి చదువుకున్న పాఠశాలలో ఒకే చోట అందరూ కలుసుకొని ఆలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కుటుంబ సమేతంగా కార్యక్రమానికి హాజరై కష్టసుఖాలను సభాముకంగా పంచుకొని ఆటలు ఆడి పాటలు పాడి సందడి చేశారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు పూల మాళలువేసి శాలువలు కప్పి మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులకు ఆత్మీయ సమ్మేళనం ఫోటోలను ప్రతి ఒక్కరికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో 1999–2000 పదవ తరగతి పూర్వ విద్యార్థులు నీల కుమారస్వామి. సీఐ ఆలేటి ఇంద్రసేనా రెడ్డి. మాదాసి సునీల్. నీల నాగరాజు గెల్లు కుమార్. ఎండి ఖాజా. ఎండి రియాజ్. ఎండి అహ్మద్. రాజు. పూర్వ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థిని విద్యార్థులు. పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రాజాం. సురోజు శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు మంత్రితో సమస్యలు విన్నవించుకున్నారు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి కామారెడ్డి ,నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ షెట్కర్, ఏనుగు రవీందర్ రెడ్డి,తో ఆదివారం సమావేశమైన టీఎన్జీవో సంఘం మరియు ప్రైవేట్ కాలేజ్ యాజవ రాన్యాలు తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత ్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ టీఎన్జీవో సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళాము త్వరలో మీ సమ స్యలు పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ప్రైవేట్ కాలేజీ యజమాన్యం దృష్టికి తీసుకువచ్చిన సమస్యల్లో ఫీజు రియంబర్స్మెంట్ త్వరలో రిలీజ్ చేపిస్తాం విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందజేస్తామన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ టీఎన్జీవో సమస్యలు ఇప్పటికే ముఖ్యమంత్రి కి వివరించాం త్వరలో వారితో చర్చలు జరుపుతాం వారి న్యాయమైన డిమాండ్లను పూర్తి చేస్తాం అన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్లు మరియు కాలేజీ యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో చర్చలు జరుగుతున్నాయని, రైతు రుణమాఫీ రైతు భరోసా సందర్భంగా కొద్దిగా ఆలస్యం జరిగిందని, త్వరలో వారికి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామన్నారు. ప్రతి గ్రాడ్యుయేట్ అయిన అభ్యర్థికి తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. కాలేజ్ ఈ యాజమాన్యం మరియు సిబ్బంది ప్రతి ఒక్కరూ పట్టభద్రు లను సభ్యత్వము నమోదు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే మీ సమస్యలు పరిష్కారం అవుతాయని మీ గొంతు ప్రభుత్వం వద్ద వినిపిస్తుందని చెప్పారు.

## బీజేపీ రెండవ దశ సభ్యత్వ నమోదు తుది దశకు చేరుకుంది

### కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (జనం సాక్షి)**బిజెపి రెండవ దశ సభ్యత్వ నమోదు కార్యక్రమం తుది దశకు చేరుకుందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. ప్రతి ఇంటికి తిరిగి బీజేపీ సభ్యత్వం చేయించాలని అధిష్టానం పిలుపు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేరకు100 మంది ప్రాథమిక సభ్యత్వం చేస్తేనే క్రియాశీల సభ్యత్వానికి అర్హులని తెలిపారు. బూత్ కి 100 చొప్పున సభ్యత్వం తప్పనిసరన్నారు. కామారెడ్డి జిల్లా కార్యాలయంలో కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గత నెల నరేంద్ర మోది చే ప్రారంభించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండవ దశ పూర్తి కావస్తుందని బీజేపీ కార్యకర్త ప్రతి ఇంటికి తిరిగి బీజేపీ సభ్యత్వం చేయించాలనీ అన్నారు. 100 మంది ప్రాథమిక సభ్యత్వం చేస్తేనే క్రియాశీల సభ్యత్వానికి అర్హులని కావున పార్టీ భాద్యతలు అన్న ప్రతి ఒక్కరూ 100 మంది చే సభ్యత్వం చేయించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, నరేంద్ర మోదీ సుపరిపాలన ప్రజలకు వివరించి జాతీయ భావాలు కలిగిన ప్రతి ఒక్కరితో సభ్యత్వం చేయించాలని, బూత్ కు 100 చొప్పున సభ్యత్వం తప్పనిసరి చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు రవీందర్, రఘు, రజినీ కాంత్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేస్తే మూల్యం తప్పదు

**బీబీపేట్ అక్టోబర్ 20(జనం సాక్షి)** రైతులకు 2, లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని, ఎకరానికి 1500 0రూపాయలు రైతు భరోసా ఇస్తానని హామీ ఇచ్చి అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను విస్మరిం చడాన్ని నిరసిస్తూ బీబీపేట మండల కేంద్రంలోని బస్టా ండ్ చౌరస్తా వద్ద నాయకులు ధర్నా చేసి, ముఖ్యవ ంంత్ర తి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ మాట్ల డుతూ రైతులను రాజును చేస్తామని అధికారంలోకి వచ్చి వారిని విస్మరరించడని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ఏవుసం బాగుపడలేదని అన్నారు. 100 రోజులలో 6గ్యారంటీలను అమలు చేస్తానని అధికా రంలోకి వచ్చి ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలామని, ఇన్చార్జి మండల అధ్యక్షుడు దేవునిపల్లి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, శంకర్ తదితరలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి..15 మందిపై కేసు నమోదు

**పెద్ద కొడప్గల్ 20 అక్టోబర్ (జనం సాక్షి):** పేకాట ఆడు తున్న 15 మందిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి పక్క సమాచారం మేరకు పెద్ద కొడప్గల్, విట్టల్ వాడి గ్రామ శివారులలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేయగా 15 మందిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 30 వేల రూపాయలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాట ఆడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణం లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సి ఎచ్ విజయ రమణ రావు



**పెద్దపల్లి,అక్టోబర్ 20(జనంసాక్షి) :** పెద్ద పల్లి పట్టణంలో ఆదివారం కోటి నలభై తొమ్మిదిన్నర లక్షల రూపాయలతో హలో అభివృద్ధి పనులను శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు ,పెద్దపల్లి పట్టణంలోని 19,23 వార్డులో టీ.యు. ఎఫ్.ఐ.డి.సి నిధులతో రూ.145.50 (కోటి నలభై తొమ్మిదిన్నర లక్షల రూపాయలతో) పలు సీసీ రోడ్లు, డ్రైనేజీ లు, షెడ్ మరియు కాంపౌండ్ వాల్ నూతన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో,కౌన్సిలర్లు వార్డు సభ్యులు,కాంట్రాక్టర్లు,కాంగ్రెస్ పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

### ఆంక్షలు లేని రుణమాఫీ అమలు చేయాలి

### పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి



**పెద్దపల్లి,అక్టోబర్ 20(జనంసాక్షి) :** సాధారణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ప్రజలకు ఇవ్వడం జరిగిందని, దాంట్లో భాగంగా రైతు భరోసా అట్లాగే 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఆ సమయంలో చెప్పారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా 15000 ఇస్తామని రైతులకు వాగ్దానం చేసి రైతులను మోసపుచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ఆంక్షలు లేని రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలకు 2500/–విద్యార్థులకు స్కూటీలు, ఉద్యోగ భృతి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, అదనంగ ఇచ్చే తులం బంగారం, ఆరోజు ఇచ్చిన హామీలు ఏమయ్యా అన్నారు. కేవలం కుర్చీల కొరకే ఆరోజు వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎంపీపీ బందారు స్రవంతి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఉద్యోగికి తీవ్ర గాయాలు

**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 20 (జనంసాక్షి)**కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి గ్రామంలో ఆదివారం ట్రాన్స్కో అసిస్టెంట్ శ్రీకాంత్ విద్యుత్ స్తంభం పై విద్యుత్తు మరమ్మత్తులు పనులు చేస్తుండగా కరెంట్ షాక్ కు గురి కావడంతో శ్రీకాంత్ శరీరం కాలిపోయింది, వెంటనే అక్కడున్నవారు అప్రమత్తమై హుటాహుటిన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని సూర్య నర్సింగ్ హెూమ్ కు తరలించారు. విషయం తెలుసుకున్న విద్యుత్తు ఏఈ ఏడి ఏసీ గార్లు హాస్పిటల్ కి వెళ్లి శ్రీకాంత్ ను పరామర్శించినారు.

## బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన



**గాంధారి ప్రతినిధి అక్టోబర్ 20 (జనం సాక్షి)**గాంధారి మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమం చేప ట్టారు. వ్య వసాయ శాఖ మంత్రి తు మ్మ ల నాగేశ్వరరావు ఖరీ ఫ్ సీజన్కు రైతు భరోసా ఇవ్వడం లేదని చెప్పడంతో బీఆర్ఎస్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభు త్వం వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శివాజీ రావు, మాజీమార్కెట్కమిటీవైస్చైర్మన్మాజీ కోఆప్షన్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**గాంధారి ప్రతినిధి అక్టోబర్ 20 (జనం సాక్షి)**గాంధారి మండల నాగ్లూర్ గ్రామానికి చెందిన మక్త భాస్కరరావు గత ఐదు సంవత్సరాల పాటు గాంధారిలో నివసిస్తూ ప్రస్తుతం రైస్ మిల్ లో పనిచేస్తున్నారు. అతనికి గాంధారి మండల కేంద్రంలో గ్రామ శివారులో సాయంత్రం గంటలకి ఎస్ ఆర్ దాబా సమీపంలో ఎక్స్ రోడ్ నుంచి వస్తున్న లారీ %ూ29ు%6959 నెంబర్ గల లారీ దాని ముందు వెళుతున్న బైకు నెంబర్ ఏపీ 25%ూఖ%1673 బైకు హెచ్ఎఫ్ డీలక్స్ ఢీకొట్టడం వల్ల బైక్ నడుపుతున్న నాగ్లూర్ గ్రామానికి చెందిన భాస్కర్(42 ) తండ్రి రాములు అనే వ్యక్తి తలకు గాయం కావడంతో అక్కడికక్కడే చనిపోయినాడు. అని ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు. భార్య లీలావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది. ఎస్ ఐ తెలిపారు.